ఆంధ్రజ్యోతి

# పారిశ్రామిక రంగంలో మహిళలు రాణించాలి

**విశాఖపట్నం, సెప్టెంబరు 4:** పారిశ్రామిక రంగంలో మహిళలు రాణించాలిని ఎంపీ డాక్టర్ కె.హరిబాబు ఆకాంక్షించారు. వుమెన్ స్టార్టప్ ప్రోగ్రామ్-2018లో భాగంగా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సంస్థ మంగళవారం

## సదస్సులో ఎంపీ కె.హరిబాబు

సంస్థలో ఏర్పాటు చేసిన ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే స్థితికి చేరుకోవాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఉపాధి అవకాశాలు పెరిగితే దేశం ప్రగతి దిశగా పయనించ గలదన్నారు. మంచి నైపుణ్యం కలిగిన మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కేంద్రం వివిధ పథకాల ద్వారా ఆర్థిక సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. స్టార్టప్ ఇండియా, ముద్ర యోజనా పథకాల ద్వారా రుణాలు లభిస్తాయన్నారు. అనంతరం పలువురు మహిళా పారిశ్రామికవేత్తల సందేహాలను ఎంపీ నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ ఎగ్జిక్యూటివ్ ఎంఎస్ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తల సదస్సులో మాట్లాడుతున్న ఎంపీ హరిబాబు